చోరీలు.. ప్రజలు బెంబేలు

- పండగ పూట పరేషాన్
- తాళం వేసిన ఇళ్లే టార్గెట్‌గా దొంగతనాలు

దుద్యాల్: తాళం వేసిన ఇళ్లే వారి లక్ష్యం. దర్జాగా లోపలికి చొరబడి ఉన్నదంతా లూటీ చేస్తున్నారు. రెక్కలు ముక్కలు చేసుకొని కూడబెట్టిన సొమ్మునంతా దుండగులు దోచుకెళ్ల డంతో బాధితులు లబోదిబోమంటున్నారు. ఇటీవల కొడం గల్ నియోజకవర్గంలో జరిగిన దొంగతనాలు స్థానికులను కలవరపెడుతున్నాయి. దసరా పండగను తమ ఆత్మీ యులతో జరుపుకొనేందుకు ప్రజలు గ్రామాల బాట పట్టారు. ఈ సందర్భంగా తమ ఇంటి పరిసరాలను సురక్షి తంగా ఉంచాలని పోలీసులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఇటీవల జరిగిన ఉదంతాలు

- కొన్ని రోజుల క్రితం నియోజకవర్గంలోని దుద్యాల్ మం డలం హస్నాబాద్ గ్రామంలో ఇంటికి తాళం వేసి కుటుం బసభ్యులు పొలంలో పని చేస్తున్నారు. తిరిగి సాయం త్రం వచ్చేసరికి ఇంట్లో ఉన్న రూ.2లక్షలు, వెండి ఆభర ణాలను దుండగులు దోచుకెళ్లారు.



- బొంరాస్‌పేట మండలం ఏర్పుమల్లలో ఒకే రోజు ఏకం గా మూడు ఇళ్లల్లో దొంగలు బీభత్సం సృష్టించారు.
- బొంరాస్‌పేట మండలం నాందర్‌పూర్‌లో ఇటీవల పట్ట పగలే ఓ మహిళ కిరణ దుకాణం నుంచి ఇంటికి వెళ్తున్న క్రమంలో ఆమె మెడలో బంగారు గొలుసును లాక్కెళ్లారు.

గ్రామాలకు తరలిన జనాలు

- మండల పరిధిలోనూ ఇలాంటి సంఘటనలు చోటు చేసు కున్న పోలీసులు నిర్లక్ష్యం వహిస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. దీంతో ప్రజలు ఇళ్లకు తాళాలు వేసి బయటికి వెళ్లాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారు. దసరా పండగ కావడంతో చాలా మంది ఇళ్లకు తాళాలు వేసి బంధువుల గ్రామాలకు వెళ్తుంటారు. దొంగలకు అలాంటి ఇళ్లే టార్గెట్ అయ్యే అవకాశాలున్నాయి. అలా వెళ్లే వారు విలువైన వస్తువులు గాని.. పెద్ద మొత్తంలో డబ్బు ఉన్నట్లయితే తమ వెంట లేదా బ్యాంకు ఖాతాల్లో జమ చేసుకోవడం మంచిదని బాధితులు తెలియజేస్తు న్నారు. దసరా అంటేనే ప్రతి ఒక్కరికి పెద్ద పండగ. బతుకు దెరువు కోసం సొంత గ్రామాలు వదిలి పట్టణా లకు వెళ్లి జీవనం సాగించేవారు సైతం పండగకు తప్పకుండా గ్రామానికి చేరుకుంటారు. అలాగే అత్తవారి ఇంటి నుంచి తల్లిగారి ఇంటికి భార్యాభర్తలు వెళ్లారు. పం డగ పూట అందరూ సందడి వాతావరణంలో ఉంటే.. తాళాలు వేసిన ఇళ్లే టార్గెట్‌గా దాడులకు తెగబడే అవకాశం లేకపోలేదు. పోలీసులు పటిష్ట నిఘా వ్యవ స్థను ఏర్పాటు చేయాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

‘రోహిత్‌రెడ్డికి గుణపాఠం తప్పదు’

తాండూరు: ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి బ్రదర్స్‌పై ఆరోపణలు చేసిన మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డికి రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెబుతామని పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, డీసీసీబీ వైస్ చైర్మన్ రవిగౌడ్, పటోళ్ల బాల్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఐదేళ్ల పాటు ప్రజలను మోసం చేసిన రోహిత్‌రెడ్డిని ఓడించిన కూడా ఇంక బుద్ధి రాలేదని పేర్కొనారు.

క్లుప్తంగా

సీఎంఆర్‌ఎఫ్‌తో పేదలకు మేలు



లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న శంకర్

మోమిన్‌పేట: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శంకర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయా గ్రామాలకు చెందిన 28 మంది లబ్ధిదా రులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. ప్రైవేటు ఆస్పత్రుల్లో శస్త్ర చికిత్సలు చేసుకున్న పేదలకు సహాయ నిధి ద్వారా ఆదు కుంటారన్నారు. సీఎంఆర్‌ఎఫ్‌తో బడులకు మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌గౌడ్, రమేశ్, సత్యనారా యణగౌడ్, వెంకటేశం, కృష్ణ, జనార్దన్ తదిత రులు పాల్గొన్నారు.

సమాజానికి ఆదర్శంగా నిలవాలి



ఉద్యోగాలు సాధించిన వారిని సన్మానిస్తున్న సేవాలాల్ సేన నాయకులు

కుల్కచర్ల: గిరిజన ప్రాంత ఉద్యోగులు సమా జానికి ఆదర్శంగా నిలవాలని సేవాలాల్ సేన పరిగి నియోజకవర్గ అధ్యక్షుడు భాస్కర్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని భజ్యా నాయక్ తాండలో ఇటీవల నూతనంగా ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన వారికి, ఎం ఈఓగా నియమితులైన వెంకట్‌లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిరిజన ప్రజలలో కూడా నైపు ణ్యం ఉన్న వారు ఎంతోమంది ఉన్నారన్నారు. భజ్యానాయక్ తాండ గ్రామపంచాయతీలో 20 మంది ప్రభుత్వ ఉద్యోగాలు పొంది ఉండటం ఎంతో గర్వ కారణం అన్నారు.

గుంతల రోడ్డుకు మరమ్మతులు



గుంతలు పూడ్చుతున్న ఆటోడ్రైవర్లు

దౌల్తాబాద్: మండల కేంద్రం నుంచి కోస్గికి వెళ్లే రోడ్డుపై అక్కడక్కడ పైప్‌లైన్‌ల కోసం తవ్వారు. దీంతో వర్షానికి రోడ్డుపై గుంతలు ఏర్పడి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. దీనిపై ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించకపో వడంతో దౌల్తాబాద్‌కు చెందిన ఆటోడ్రైవర్లు సొంతంగా మట్టి, కంకర, సిమెంట్ తీసుకువ చ్చి మరమ్మతులు చేపట్టారు. ప్రతి రోజు తాము ఈ రోడ్డుతో ఇబ్బందులు పడడమే కాకుండా ప్రమాదాలు జరుగుతున్నాయని వారు వాపోతున్నారు. అలాగే మండల కేంద్రం లో సబ్‌స్టేషన్ నుంచి బస్టాండ్ వరకు కూడా గుంతలు ఏర్పడ్డాయని, వాటికి మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.

హైందవ చైతన్యమే ముఖ్యం

యాలాల: హైందవ చైతన్యమే భారతదేశ సంక్షే మమని ఆర్‌ఎస్‌ఎస్ ప్రముఖులు పేర్కొన్నారు. శుక్ర వారం మండల కేంద్రంలో ఆర్‌ఎస్‌ఎస్ శత సంవత్స రంలోకి అడుగిడుతున్న సందర్భంగా పథ సంచలన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి అడికి చర్ల రంగయ్య, ప్రధాన వక్తగా కేరెళ్లి అనంతరెడ్డిలు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ.. దేశ విభజన నుంచి కోవిడ్ మహమ్మారి సమయంలో ఆర్‌ఎస్‌ఎస్ సేవలను వివరించారు. ఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో లక్షకు పైగా సేవా కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. శత జయంతి సందర్భంగా పంచ పరివర్తన అనే నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా సంపర్క్ ప్రముఖ్ గాజుల సిద్రామేశ్వర్, శివరాజు, మాజీ ఎంపీపీ బాలేశ్వర్‌గుప్తా, మాజీ సర్పంచ్ రవీందర్, నాయకులు రాజేందర్‌రెడ్డి, బస్వరాజ్, ఉపాధ్యాయులు వీరేశం, బస్వరాజ్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌ఎస్‌ఎస్ పథ సంచలన్

మోమిన్‌పేట: ఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం మోమిన్‌పేటలో పథ సంచలన్ చేపట్టారు. సంస్థ స్థాపించి వందేళ్లు అవుతున్న సందర్భంగా గ్రామం లోని సంగమేశ్వరాలయం నుంచి మాణిక్ ప్రభు మందిర్ వరకు ర్యాలీగా వెళ్లారు. దేశం విపత్కర సమయంలో ఉన్నప్పుడు నిస్వార్థంగా దేశ ప్రజల కోసం ఆర్‌ఎస్‌ఎస్ సేవలందించిందని సంస్థ ప్రతి నిధి శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. ముందు చూపుతో హెడ్గేవార్ ఆర్‌ఎస్‌ఎస్‌ను స్థాపించారన్నారు. కార్య క్రమంలో సంస్థ ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

కుల్కచర్లలో..

కుల్కచర్ల: ఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో పథ సంచలన్ నిర్వహించారు. జెడ్పీ పాఠశాల నుంచి ప్రధాన చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి వివేకనంద కళాశాలలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్య వర్గసభ్యుడు ప్రహ్లాదరావు, డీసీసీ కార్యదర్శి భీం రెడ్డి, కిరణ్, ఎల్లయ్య, ఆంజనేయులు, రవి, రమేశ్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



మోమిన్‌పేట: స్వయం సేవకుల ప్రదర్శన



యాలాల: మండల కేంద్రంలో నిర్వహిస్తున్న పథ సంచలన్

కనుల పండువగా పెరుగు బసంతం

అనంతగిరి: వికారాబాద్ పట్టణం ఆలంపల్లిలోని శ్రీ లక్ష్మీ అనంతపద్మనాభ స్వామి ఆలయంలో జరుగు తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం పెరుగు బసంతం ఘనంగా నిర్వహించారు. ఈ సం దర్భంగా స్వామి వారికి ఉదయం నుంచే ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గరుడ వాహనంపై ఊరేగించారు. ఈ సందర్భంగా మున్సిపల్ తరఫున అధికారికంగా ఫ్లోర్ లీడర్ సుధాకర్‌రెడ్డిస్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించారు. మహిళలు స్వామివారికి మంగళ హారతులతో స్వాగతం పలి కారు. భక్తులు స్వామికి టెంకాయలు కొట్టి, దీపాలు వెలిగించి భక్తిని చాటుకున్నారు. అనంత నామా లతో పురవీధులు మార్మోగాయి. కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యుడు శుభప్రద్‌పటేల్, మాజీ కౌన్సిలర్‌లు లక్ష్మీకాంత్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, ఆలయ ఈఓ నరేందర్, ట్రస్టీ చైర్మన్ పద్మనాభం, నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



గరుడ వాహన సేవలో నాయకులు, భక్తులు

అపూర్వ సమ్మేళనం



సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

పరిగి: మండల పరిధిలోని మిట్టకోడూర్ ఉన్నత పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు శుక్రవారం సమ్మేళనం నిర్వహించారు. 2008–09 సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులతో కలిసి సంతోషంగా గడిపారు. చిన్ననాటి గుర్తులను నెమరు వేసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి వివిధ రంగాల్లో స్థిరప డిన వారు తమ అనుభవాలను పంచుకున్నారు. కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయుడు విజయ్‌కుమార్, ఉపాధ్యాయులు శ్రీధర్‌రెడ్డి, మాణిక్యం, మం జుల, శైలజ, జగదీశ్వర్, వీరప్ప, ప్రభాకర్, నర్సింహులు, భాగ్యలక్ష్మి, శ్రీని వాస్, మహేశ్వరి, యాదమ్మ, జ్యోతి, బాలమణి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ మండల కార్యవర్గం ఎన్నిక

నవాబుపేట: బీఆర్‌ఎస్ నూతన కార్యవర్గాన్ని శుక్ర వారం జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్ సమక్షంలో ఎన్నుకున్నారు. మండల గౌరవ అధ్యక్షుడిగా భరత్‌రెడ్డి, మండల అధ్యక్షుడిగా దయా కర్‌రెడ్డి, కార్యనిర్వాహక అధ్య క్షులుగా శాంతికుమార్, పురు షోత్తం, ప్రధాన కార్యదర్శిగా మహేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా అఫ్జర్ ఖాన్, దాస్‌గౌడ్, కార్యదర్శులుగా మహేష్, శేఖర్, విష్ణు కుమార్, అనంత్ రెడ్డి, కోశా ధికారిగా జగన్‌రెడ్డిలను ఎన్నుకున్నారు.



నియామకపత్రం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆనంద్

ఘనంగా సామూహిక కుంకుమార్చన



కుల్కచర్ల: ఇప్పాయిపల్లిలో పూజలో పాల్గొన్న మహిళలు

కుల్కచర్ల: దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలో ఇప్పాయిప ల్లి గ్రామంలో ఉత్సవకమిటీ ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చన కార్య క్రమాన్ని నిర్వహించారు. మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేకపూజలు చేశారు. నిర్వాహకులు భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు.

మహా చండీయాగం

దుద్యాల్: మండల పరిధిలోని చెట్టుపల్లి తండా గ్రామంలో శుక్రవారం మహా చండీయాగం నిర్వహించారు. తండాలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపం ఎదుట తండావాసులు యాగం చేశారు. శివయోగి స్వామి, అఖిలేశ్వర స్వామి ఆధ్వర్యంలో యాగం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

‘ఎమ్మెల్యేపై బురదజల్లితే సహించం’

యాలాల: ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి తప్పుడు ఆరోప ణలతో బురదజల్లే ప్రయత్నం చేస్తే సహించేది లేదని యువజన కాంగ్రెస్ సీని యర్ నాయకుడు అగ్గనూరు వీరేశం అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి తాండూరు అభివృద్ధికి చేసిందేమి లేదన్నారు. పార్టీకి వెన్నుపోటు పొడిచిన నేతగా ఆయన గుర్తింపు పొందారని ఆరోపించారు.

జయములిమ్ము.. జగన్మాత

జగన్మాతను జయములిమ్మని భక్తిశ్రద్ధ లతో భక్తులు వేడుకున్నారు. జిల్లా వ్యాప్తంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. పలు ఆలయాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. అమ్మవారు వివిధ రూపాల్లో శుక్రవారం దర్శనమిచ్చారు. మహిషాసుర మర్దిని అలంకరణలో విశేషంగా కొలిచారు. పలుచోట్ల అన్నప్రసాద సంతర్పణ నిర్వహించారు. పలు గ్రామాల్లో మహిళలు, యువతులు సంప్రదాయ దుస్తులు ధరించి బోనాల ఊరేగింపు, బతుకమ్మలు ఆడారు.

– సాక్షి, నెట్‌వర్క్



వికారాబాద్‌లోని వేంకటేశ్వరస్వామి సన్నిధిలో స్పీకర్ ప్రసాద్ కుమార్



ధారూరు: అమ్మవారి వైభవం



తాండూరు: నగరేశ్వర స్వామి దేవాలయంలో మహిషాసుర మర్దినిగా అమ్మవారు



యాలాల: గోరేపల్లిలోని దుర్గామాత సన్నిధిలో మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి



తాండూరు: అమ్మవారి అలంకరణ



దౌల్తాబాద్: యాంకిలో దుర్గామాతకు పూజలు చేస్తున్న భక్తులు



పెద్దేముల్: కందనెల్లి గ్రామంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



దోమ: మల్లేపల్లిలో బోనాలు సమర్పిస్తున్న భక్తులు



దుద్యాల్: అన్నదానం చేస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు



కొడంగల్ : బతుకమ్మలతో మహిళలు